

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 25 జూలై 2025    8 పేజీలు




### లక్ష్యాల సాధనకు
# ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలెక్టర్ గురువారం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, వన మహోత్సవం, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, టీబీ ముక్త్ భారత్ అభియాన్, డబుల్ బెడ్ రూం అంశాలపై మండల, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 51 లక్షల పైబడి మొక్కలు నాటాల్సి ఉన్నందున, లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల వారీగా రెండు రోజులలో నిర్దేశిత లక్ష్యాలకు మించి మొక్కలు నాటించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో వన మహోత్సవం లక్ష్య సాధన జరగాలని అన్నారు. ఇంటి అవసరాల కోసం మొక్కలు తీసుకెళ్లిన వారు కూడా వారివారి ఇళ్ల ఆవరణలో 24 గంటల లోపు మొక్కలు నాటేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన (మిగతా 2లో)



### గాంధారి మండలంలో
# పర్యటించిన జిల్లా కలెక్టర్
## - పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఎలారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పాల్గొన్నారు. తిప్పారం వాగుపై గల లోలెవెల్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినప్పుడు లోలెవల్ బ్రిడ్జిపై నుండి వరద నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది అయినా దృశ్య ఈసారి ముందు జాగ్రత్తగా

(మిగతా 2లో)





### పేద ప్రజలకు దీపావళి లోపు
# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలి
## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా
## - 20నెలలు గడుస్తున్నా ఒక్క బెడ్ రూమ్ ఇవ్వని ప్రభుత్వం
## - నిర్మించిన బెడ్ రూమ్ ఇళ్లు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి

**సూర్య- మోపాల్**

నిజామాబాద్ అర్బన్ నియోజికవర్గంలోని పేద ప్రజలకు దీపావళి లోపు 3500 ఇళ్ళను మంజూరు చేసి అర్హులైన పేద ప్రజలకు అందించాలని. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి (మిగతా 2లో)



### మరమ్మత్తులు చేశారు..
# అనుసంధానం మరిచారు...
## - విడిపోయిన రెండు గ్రామాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అంక్సాపూర్ నుండి పోచంపల్లి మీదుగా దొనకల్ గ్రామానికి అనుసంధానం చేసే (మిగతా 2లో)





# ప్రభుత్వ పథకాలలో దళారులను నమ్మవద్దు
## - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

**సూర్య- బిక్కనూర్** 2లో



# లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ప్రజలు సమాచారం అందించవచ్చని, 24/7 సిబ్బంది అందుబాటులో ఉండి సమాచారం స్వీకరిస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను జిల్లాలో అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల సమకూరే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీ, గిట్టుబాటు ధర, దీర్ఘకాలిక లాభాలు, కోతుల బెడద లేకపోవడం వంటి అంశాలను రైతులకు సూచించాలని అన్నారు. జిల్లాలో 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాల్సి ఉండగా, 1242 ఎకరాలలో మాత్రమే ఈ పంట సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మిగతా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విరివిరిగా నిర్వహించాలని, పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియంత్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి ప్రబలితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుద్ధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. ఇదిలాఉండగా, అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్వాడీ భవనాలు, పీ. హెచ్.సీ, హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు వంటి వాటిని త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశించారు. వాగులో ఉన్న చెత్త చెదారం, బురదను తొలగించి వాగులో పైనుండి వచ్చే వర్షం నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికంగా వర్షాలు కురిసినప్పుడు జిల్లాలో గుర్తించిన 38 ప్రాంతాలు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 12 ప్రాంతాలు ఉన్నాయని వాటితో పాటు బ్రిడ్జిలు, రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి వాగులకు ఇరువైపులా బారికేడింగ్ చేయాలని అన్నారు. రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి పంచా యతీరాజ్ పోలీస్ శాఖ వారు బృందం ఏర్పాటు చేసుకొని కోఆర్డినేషన్తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. గాంధారి మండల కేంద్రంలో ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇంది రమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదా రుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించు కోవడానికి ఎక్కడ కూడా ఇసుక మొరం సమస్య లేదని ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీ వోను ఆదేశించారు. గాంధారి సామాజిక ఆసుపత్రిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సంగీత్ కుమార్, ప్రసన్న, సుదీప్ తదితరులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటారు. అదేవిధంగా అధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్ పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కళాశా లకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగా లేదని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యార్థులు ఏయే గ్రామాల నుండి కాలేజీకి వస్తున్నారో వివరాలను అందించాలని కాలేజ్ ప్రిన్సిపాల్ గంగాధర్ ను ఆదేశించారు. టీఎస్ ఆర్టీసీ వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి షేక్ సలాం, డిఆర్డీఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ గాంధారి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూమ్ ను, మెనూ చార్టును పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని వేడివేడిగా వండి వడ్డించాలని విద్యాలయ ప్రత్యేక అధికారి శిల్పను ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి విద్యాలయ ఆవరణలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు ఉంటే పాములు తేళ్లు వచ్చే విద్యార్థులకు హాని చేసే అవకాశం ఉంటది కాబట్టి పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని అన్నారు. చివరిగా మండలంలో గల రెవెన్యూ మరియు ఫారెస్ట్ వివాదంలో ఉన్న భూములను రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారులతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ రేణుక చౌహన్ ను ఆదేశించారు.

# మరమ్మత్తులు చేశారు అనుసంధానం మరిచారు

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డుకు మార్గమధ్యంలో వాగు ఉండడంతో దానికి గత కొన్ని సంవత్సరాల క్రితం బ్రిడ్జిని నిర్మించి తారు రోడ్డును ఏర్పాటు చేశారు. అయితే గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు గాను వంతెన ఈరువైపుగా రోడ్డు కొ కొట్టుకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటుచేసిన ఫలితం లేకుండా పోయింది . ఈ విషయాన్ని పోచంపల్లి దొనకల్ గ్రామస్తులు గత మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి విన్నవించుకోగా మరల వంతెనకు ఇరువైపులా మరమ్మత్తులు చేయడానికి నిధులను మంజూరు చేశారు. అయితే రెండు సంవత్సరాల క్రితం కొట్టుకుపోయిన రోడ్డుకు ఇరువైపులా సిమెంట్ తో సైడ్ వాళ్లు నిర్మించి అలాగే వదిలేశారు. దానితో రెండు గ్రామాల మధ్య అనుసంధానం తెగిపోయింది. ఏర్పాటుచేసిన సైడ్ వాళ్ళ మధ్య మట్టి పోయకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీనికోసం రెండు గ్రామాల ప్రజలు సొంత నిధులతో సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేసుకొని రాకపోకలను కొనసాగిస్తున్నారు. అయితే ఈ రోడ్డు వెంబడి వన్నె ల్ బి పోచంపల్లి అంక్సాపూర్ పడగల్ గ్రామాలకు ,దొనకల్, గ్రామానికి వెళ్లడానికి అటు నుండి వెళ్లడానికి దగ్గర మార్గం ఉండేది. దీనిని మరమ్మత్తులు చేసిన అధికారులు మొరం పోయడం మర్చిపోయి రెండు గ్రామాలను గత రెండు సంవత్సరాల నుంచి అనుసంధానానికి దూరం చేశారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈసారి వర్షాలు ఎక్కువ స్థాయిలో పడితే గనక మళ్ళీ యథా చేరుకుంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు వంతెన మరమ్మతులే కాకుండా వర్షాలకు రోడ్డు కొట్టుకుపోవడంతో దానిని కూడా మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారు ఇప్పటికైనా అధికారులు లేదా కాంట్రాక్టర్ స్పందించి ఇరువైపులా మొరంపోసినట్లయితే రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుంది. పంచాయతీరాజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఇదినిలువుటదంగా మారింది ఈ విషయంపై పంచాయతీరాజ్ ఇంజనీర్ కు సమస్యను వివరించినప్పటికిని పట్టించుకోలేదని వాపోతున్నారు ఇట్టి చిన్న పనులు కూడా సకాలంలో చేయనట్లయితే పెద్ద పనుల నిర్మాణం ఎలా సాగుతుందనేది ప్రశ్నగా మారింది. ఏది ఏమైనా రెండు గ్రామాలను అనుసంధానం చేస్తారా లేదా దూరం చేస్తారా అని ఇది అధికారుల చేతుల్లో ఉంది.

# పేద ప్రజలకు దీపావళి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

20నెలలు గడుస్తున్నా ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని విమర్శించారు. అర్బన్ లో సుమారు 40వేల మంది పేదలు ఇళ్ల లేని వారు ఉన్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం నిత్యం తన క్యాంప్ ఆఫీస్ కు 20 దరఖాస్తులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని వివరించారు. గత ఎమ్మెల్యే సమక్షంలో కేవలం బీఆర్ఎస్ తొత్తులకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. అర్బన్ నియోజిక వర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 8,627 దరఖాస్తులు అందయని, ఇందులో 1,732 అర్హత సాధించాయి. 483 ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ వేసారన్నారు. 89 ఇళ్లు బెస్మెంట్ వరకు పూర్తయ్యాయని పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు న్యాలం రాజు, స్రవంతి రెడ్డి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలలో దళారులను నమ్మవద్దు

సూర్య- బిక్కనూర్



ప్రభుత్వ పథకాలకు సంబం ధించి లబ్ధిదారు లు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి చెప్పారు. గురు వారం మండల కేంద్ర ంలోని స్థానిక రైతు వేదికలో మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారులు స్వయంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, లబ్ధిదారులు ఉన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ ప్రతిపాదన తిరస్కరణ.

- గుర్తింపు లేదని డీఈవో స్పష్టీకరణ

- పాఠశాలపై సూర్య దినపత్రికలో వరుస కథనాలు

సూర్య- బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్ వద్ద శ్రీ చైతన్య స్కూల్ అనుమతులు లేకుండానే ప్రారంభించారు. పాఠశాల ప్రారంభం నుంచి సూర్య దినపత్రికలో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. కార్పొరేట్ ముసుగులో బాల్యం బందీ ఎలా అవుతుందో విపులంగా కథనాలు వచ్చాయి. పాఠశాల యజమాన్యం నర్సరీ నుంచి 7వ తరగతి వరకు క్లాసుల నిర్వహణకు అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనను జిల్లా విద్యాధికారి రాజు తిరస్కరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పాఠశాల ప్రతినిధులు చేసిన అభ్యర్థనను పునఃసమీక్షించిన అనంతరం 2025-26 విద్యా సంవత్సరానికి అనుమతుల కోసం గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేశారని, 2022లో ఫారం%-గా% ఆధారంగా 2025%-%26కి అనుమతి చట్టపరంగా సాధ్యం కాదన్నారు. దరఖాస్తులో సమర్పించాల్సిన పలు డాక్యుమెంట్లు జత చేయని కారణంగా అనుమతి ఇవ్వడం లేదని ప్రొసీడింగ్ జారీ చేశారు. పాఠశాల భవనం నిర్మాణ దశలో ఉందని, తరగతులు నిర్వహించడానికి అనుకూలంగా లేదన్నారు. 28.10.2022న చెల్లించిన చలాన్‌కి గడువు ముగిసిందని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని స్కూల్ కు ఈ 2025%-%26 విద్యా సంవత్సరానికి గుర్తింపు ఇవ్వలేమని చెప్పారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. పాఠశాల నిర్వహణకు అనుమతి లభించక పోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. అనుమతి లేని పాఠశాలల్లో చేర్పించే ముందే తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించుకున్నట్లయితే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు పేర్కొంటున్నారు.



# మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వారి సహకారంతో రామారెడ్డి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున ఏర్పాటు చేసిన డిజిటల్ లిటరసీ ఆన్లైన్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండల కేంద్ర పోలీస్ స్టేషన్ ఎస్ఐ లావణ్య తో మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ కళాబృందం సభ్యులు తిరుపతి కళాశాల



విద్యార్థులకు పాటల రూపంలో ఆన్లైన్ మోసాలు యువతీ యువకుల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు విషయాలను వివరించడం జరిగింది.. అదేవిధంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ లింగ వివక్ష మహిళా సాధికారత మరియు ఆన్లైన్ మోసాలు వాటిలో రకాలు మొదలగునవి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై ఆర్ లావణ్య విద్యార్థులతో చర్చించి వారు ఉన్నత స్థాయికి ఎదగాలని చేయవలసిన సాధన మరియు జీవన విధానంలో క్రమశిక్షణ గురించి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది శారద తులసి సౌందర్య సఖి కేంద్రం సిబ్బంది భరోసా కేంద్రం సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షి టీం అవగాహనా సాధస్సు

**సూర్య బాల్కొండ**



ఇవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాల నీ ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి మరియు బాల్కొండ పిఎస్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ సార్ మహిళా పోలీస్ మమత అన్నారు. బాల్కొండ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ లో క్రైమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షీ టీం నెంబర్ 8712659795 కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. అనంతరం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వానికి వారధిగా సహకార సంఘాలు

**- శ్రీనివాస్ యాదవ్**

**సూర్య నసురుల్లాబాద్**



రైతులు ప్రభుత్వానికి వారధిగా ప్రాథమిక సహకార సంఘాలు పని చేస్తు న్నాయని దుర్కి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోనీ దుర్కి, అంకొల్ తండా ద్వారా జరుగుతున్న ఎరువుల అమ్మకాలను క్లస్టర్ అధికారి కవిత, పర్యవేక్షణ అధికారి నరసింహులు తో కలిసి శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. రికార్డులు , ఎరువుల నిల్వలను పరిశీలించి, ఎరువులఅమ్మకాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉన్నాయన్నారు. రైతులకు అవసరమగు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచి, అవసరమైన సేవలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి సుధాకర్, సేల్స్ మెన్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లింబాద్రి గుట్ట హుండీ లెక్కింపు

**సూర్య,భీమ్‌గల్**



లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థాన హుండీ ఆదాయం రూ. 8,28.642 వచ్చినట్లు ఆలయ ధర్మకర్త నంబి పార్థసారధి తెలిపారు. నిజామాబాద్ దేవాదాయ శాఖ కమిషనర్ విజయరామారావు అధ్వర్యములో జరిగిన హుండీ లెక్కింపులో దేవాలయ హుండీ ద్వారా 594737/, అన్నదానము హుండీ ద్వారా 233905/- సమకూరినట్లు వివరించారు. కాగా ఇందులోనుంచి 469112/- ప్రభుత్వ నిధులకు జమచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసం వద్ద గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు యంకె ముదీబోద్దీన్ సమక్షంలో నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదినవేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు ముజీబుద్దిన్ మినుకూరి రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి గాని శ్రీనివాస్ గౌడ్ గిరిగంటి లక్ష్మీనారాయణ మైనార్టీ నాయకులు ఇతర టిఆర్ఎస్ కార్యకర్తలు మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ,ఎస్సై లనును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



ఎల్లారెడ్డికి నూతనంగా వచ్చిన సిఐ రాజిరెడ్డి, లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై దీపక్ కుమార్ లను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులకు కాంగ్రెస్ పార్టీ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,మండల సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,మనిగిరి నాగరాజు, సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు మోహిద్, దూరిశెట్టి అశోక్,వాహబ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,నాయకులు సుప్పాల రాజు,కౌడ రవి, బైరయ్య,గుండ బాలకిషన్,అట్టెం శ్రీనివాస్, రియాజ్,మేరాజ్,మూన్య,శివలాల్,పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

**- డి సి ఓ రామ్మోహన్**


**సూర్య- బిక్కనూర్**



రైతులకు సంబంధించిన ఎరువులను అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ సూచించారు. గురువారం మండలంలోని జంగంపల్లి సింగిల్ విండో సొసైటీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న యూరియా, ఇతర రసాయన ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు అందజేస్తున్న ఎరువుల రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు యూరియా గురించి ఎలాంటి ఆందోళన చెందవద్దని, రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహకార మానిటరింగ్ అధికారి సురేష్, సొసైటీ సీఈఓ రమేష్ యాదవ్, సిబ్బంది వంశీ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య -నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకొని కేటీఆర్ కు అనుకూలంగా నినాదాలు చేశారు. మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల కు మొక్కలు పంపిణీ చేశారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణలో అభి వృద్ధి జరిగిందన్నారు .భవిష్యత్తు టిఆర్ఎస్ దేనని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో గుడిసెల నరసింహ గౌడ్ ,టేకూర్ల సాయిలు, మంగళ సాయి, దొంతి భాస్కర్, శీను, లక్ష్మణ్ ,ఉపారి సాయిలు, దత్తు ,రాజు ,సాయిలు ,సాయి దేవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు తగ్గ తనయుడు కేటీఆర్

**సూర్య- మోపాల్,**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎల్లమ్మగుట్ట లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పి చైర్మెన్ దాదన్న గారి విట్టల్ రావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు కేటీఆర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని పెర్కన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కులాస్ పూర్ లో దొంగల బిభత్సం - పదిళ్లలో చోరీ

**సూర్య - మోపాల్**

మోపాల్ మండలంలో దొంగలు భీభత్సం సృష్టించారు. బుధవారం రాత్రి ఏకంగా పదిళ్లలో చోరీలకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కులాస్ పూర్ గ్రామములో బుధవారం రాత్రి దొంగల ముఠా తాళం వేసిన ఇళ్లలో టార్గెట్ చేసుకొని పాల్పడింది. ముఠా సభ్యులు రాత్రి పదిళ్ల లో చోరీలు చేశారు. సుమారు 5 తులాలు బంగారం రూ. 2లక్షలకు పైగా నగదు చోరికి గురైనట్లు సమాచారం. పక్కన ఉన్న ఇళ్లకు బయటి నుంచి గడియ పెట్టి దుండగులు చోరీలు చేసినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితుల నుంచి పిర్యాదులు తీసుకోని విచారణ చేస్తున్నట్లు మోపాల్ సీఐ సురేష్ పేర్కొన్నారు.

## ఎరువుల నిల్వలను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్



**సూర్య- బిక్కనూరు**

మండల కేంద్రం లోని సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఎరు వుల గోదాంను వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అజ్మీర రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించవద్దని సిబ్బందికి సూచించారు. రైతులకు సంబంధిం చిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డి సి ఓ రామ్మోహన్, ఏ డి ఏ అపర్ణ, ఏటీఎం రమ్య, ఏవో నరేందర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమేష్,సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య,వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజిరెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినోద్, సొసైటీ సీఈఓ నర్సింలు సిబ్బంది రవికిరణ్, స్వామి రైతులు ఉన్నారు.

# బీసీ ల అధినేత అర్ కృష్ణయ్య కు ఉపారాష్ట్రపతి పదవి నీ ఇవ్వాలి

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత..!

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారత ఉపరాష్ట్రపతి పదవికి తెలంగాణ నుండి బీసీలకు అవకాశం కల్పించాలని ముఖ్యంగా బీసీ వర్గాలకు సేవ చేస్తున్న ఆర్ కృష్ణయ్య ను అవకాశం ఇవ్వాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత గురువారం కామారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా దశాబ్దాల కాలంగా బీసీల సమస్యల గురించి పోరాడుతున్న వారికి ఉపరాష్ట్రపతిగా అవకాశం కల్పించాలని బీసీ వర్గాలు ముక్తకంఠంతో కోరుతున్నమని



ఆర్ కృష్ణయ్య ను ఉపరాష్ట్రపతిగా అన్ని విధాలుగా అర్హుడని అన్నారు, గతం లో ఎమ్మెల్యేగా, ఎంపీగా, అనేక పదవులను చేపట్టిన అనుభవం అర్హత కలిగిన వ్యక్తిగా నాయకుడిగా బీసీల ఆరాధ్య దైవంగా ప్రజల మన్ననలను పొందిన ఆర్ కృష్ణయ్య కు భారత ఉపరాష్ట్రపతి అవకాశం కల్పించాలి, అని అన్నారు పోయినసారి ఆంధ్ర ప్రదేశ్ చెందిన వెంకయ్య నాయుడుకు అవకాశం కల్పించారు ,ఈసారి తెలంగాణకు చెందిన ఆర్ కృష్ణయ్యకు అవకాశం వేయాలని ఆయన అన్నారు బీసీ వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు బీసీల అధినేత ఆర్.కృష్ణయ్య గారికి అవకాశం కల్పిస్తే బీసీల అందరికీ న్యాయం చేసినట్టు అవుతుందని ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత డిమాండ్ చేశారు

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**సూర్య, భీమ్‌గల్**



మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య అన్నారు. భీమ్‌గల్ మండలం పురాణీపేట్ గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాను ప్రకారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు 1.50 కోటి యాభై లక్షలు శ్రీనిధి రుణాలు 52 లక్షల రుణాలు మరియు వడ్డీ రాయితీ 8 లక్షల యాభై వెయ్యిలు మంజూరు కావడం జరిగిందనీ ,మహిళకు పంపిణీ చేస్తున్నట్లు అన్నారు. అలాగే మహిళా సంఘ సభ్యులకు లోన్ బీమా,ప్రమాద బీమా ఉచిత బస్సు సౌకర్యం, మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు మరియు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రభుత్వ పథకాలను ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించిన వారిని ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందేటట్లు కార్యక్రమం లను చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ సీనియర్ సీసీ కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, అడేల్లి రవి, వివోఏ చింటూ, గ్రామస్థాయి అధికారి కృష్ణసాగర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట రమేశ్,ఎస్ సి సెల్ అధ్యక్షుడు అనంతరావు, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు అను సాగర్, శివ క్రాంతి, దైడి సురేష్, పల్లె శేఖర్, రాజు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుల జారీ

### - టీబీసీసీ జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డుల ను అందించి సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని పెద్దమల్లారెడ్డి, కంచర్ల, బస్వాపూర్, తిప్పాపూర్, భాగిర్తిపల్లి, గురజాగుంట గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండా లని దేవుని కోరుకుంటూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుతూ కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేశారు. ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు నాగాదర్ రెడ్డి, మిట్టపల్లి మహిపాల్, మాజీ ఉపసర్పంచ్ పిట్ల సత్యం, సొసైటీ చైర్మన్ యల్ల హనుమంతు రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్యామ్ రావు, సుంకరి రాము ,రేగుళ్ల రాములు, డొల్లరమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులతో డీపీవో సమీక్ష

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం లో గురువారం మండల ప్రత్యేక అధికారి డీపీవో శ్రీనివాస్ రావు,మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులకు సలహాలు సూచనలు చేస్తూ రేషన్ కార్డులు గ్రామాలలో ఇప్పటివరకు ఎందరికి ఇచ్చారని తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు పనులను వేగం పెంచాలి, వ్యవసాయ శాఖ లో సన్నవడ్ల బోనస్,ఎందరికి వచ్చింది, మిగతా వారికి ఎందుకు రాలేదు దానిపై కూడా అలాగే తదితర విషయాలపై వ్యవసాయ శాఖ అధికారికి అడిగి తెలుసుకున్నారు. శాఖ పనులు సీజనల్ వ్యాధులు, రాకుండా గ్రామస్థాయి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.మండలంలోని అన్ని గ్రామాలలో వన మహోత్సవము నిర్వహించాలని సంబంధిత గ్రామస్థాయి అధికారులకు సూచించారు.అలాగే తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి ఎప్పటి కప్పుడు పనులు వేగవంతంగా చేసి పూర్తి చేయాలని అధికారులకు డీపీవో శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, వ్యవసాయ శాఖ ఇంచార్జ ఏవో లావణ్య,ఎంపిఓ సయ్యద్ జావిద్ అలీ, మెడికల్ ఆఫీసర్ అజయ్ పవర్, ఏపీఓ నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ప్రమాణ స్వీకార వేడుకలు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని నారాయణ పాఠశాలలో తేది జూలై 11న జరిగిన కేబినెట్ ఎలక్షన్లో భాగంగా గెలుపొందిన వారిని వేదిక పైకి అహ్వానించి వారి బాధ్యతలను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది హెడ్ బాయ్ గా రీతుద్వాజ్, హెడ్ గర్ల్ గా సాహితీ ఎన్నిక కాబడి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమాన్నీ ఎ.జి. ఎం శివాజీ ప్రధానోపాధ్యాయులు చందన,కొ ఆర్డినేటర్లు రాకేష్, కల్పన గారు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు.

## కామారెడ్డి డిపో ప్రాంగణంలో ముగ్గుల పోటీల్లో విజేతలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమై 200 కోట్ల మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసిన సందర్భంగా కామారెడ్డి బస్ డిపో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డి విద్యార్థులు,భార్గవి, mpcs(ప్రథమ), మానస బీ.కాం (ద్వితీయ)మరియు వ్యాసరచన పోటీలో రోజా(ప్రథమ), శ్రీశ్రేయ( ద్వితీయ)అభిజ్ఞ (తృతీయ) తమ ప్రతిభను కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను పొందారు. విజేతలను ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్ గారు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిష్టయ్య, డాక్టర్ విశ్వప్రసాద్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ శ్రీనివాస్ శ్రీ వల్లి, శ్రీ లత మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## మహిళ సమైక్య ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణాలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మహిళా సమాఖ్య ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని, ఐకెపి ఎపిడి విజయలక్ష్మి వివరించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధుల, వికలాంగుల, కిశోర బాలికల సంఘాల ఏర్పాటుకు కృషిచేసి వారికి బ్యాంకు ఖాతాలు ఇప్పించాలని, నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు మహిళా సమైక్య సభ్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 100% అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం కిరణ్, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు, మహిళా సమైక్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్నారులలో పోషకలోపం రాకుండా చూడాలి

**సూర్య- బిక్కనూర్**



పోషక లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, రాష్ట్ర పోషక లోప నివారణ వైద్యాధికారి క్యాది అంగన్వాడి టీచర్ కు వివరించారు. గురువారం మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పోషక లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. చిన్నారుల తల్లిదండ్రులు బలమైన పౌష్టికాహారాన్ని అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష, జిల్లా కోఆర్డినేటర్లు మోహన్, విజయ్ పాల్, అంగన్వాడి టీచర్ చిన్నారులు ఉన్నారు

## ఎరువులు అందుబాటులో ఉంచాలి

**సూర్య,భీమ్‌గల్**



రైతులకు అందజేయాల్సిన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీపీవో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు నిర్వాహకులకు సూచించారు. పట్టణంలోని గ్రోమోర్ వ్యవసాయ ఎరువు లు, విత్తనా ల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల నిల్వలను పరిశీలించారు . రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, వారికి ఇబ్బందులు కలగ కుండా చూడాలన్నారు.అనంతరం మడల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు . రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖల పనులు , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు, వన మహో త్సవము తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఎప్పటికప్పుడు పనులు వేగవం తంగా చేసి పూర్తిచేయాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో గంగుల సంతో ష్ కుమార్, తహసీల్దార్ షబ్బీర్, ఏవో లావణ్య, ఎంపిఓ జావిద్, మెడికల్ ఆఫీసర్ అజయ్, ఏపీ ఓ నర్సయ్య, హార్టికల్చర్ అధికారి మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- పీ.హెచ్.సీ, ప్రభుత్వ బడులు, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల గిడ్డంగి పరిశీలన - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, డబుల్ బెడ్ రూంల సందర్శన**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



సిరికొండ మండల కేంద్రంలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత, ప్రైమరీ పాఠశాలలు, పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగి, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. స్థానికంగా లబ్ధిదారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాన్ని సైతం సందర్శించిన కలెక్టర్, అర్హులైన వారికి కేటాయించేలా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. పీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో విరివిరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, మెనూ ప్రకారం ఉన్నాయా అని తనిఖీ చేశారు. నీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించి, బడులలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను గమనించారు. ఇంకనూ ఏమైనా మౌలిక వసతులు అవసరం ఉన్నట్లయితే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఎంఈఓ రాములుకు, ప్రధానోపాధ్యాయులు సతీశ్, నరేష్ లకు సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గురిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, పాఠశాలల నిర్వహణ మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని హెచ్.ఎంలకు హితవు పలికారు. గ్రామాభివృద్ధి కమిటీ తోడ్పాటుతో విద్యార్థులకు ఐడీ కార్డులు, క్రీడా దుస్తులు సమకూర్చడం పట్ల కలెక్టర్ అభినందించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసీల్దార్ రవీందర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి అమలులో జిల్లాను ముందంజలో నిలిపేలా చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, అర్హుల కు ఆమోదం తెలుపాలని అన్నారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్ కింద నిర్ణీత రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు సత్వరమే ప్రభుత్వం ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. కాగా, పీఏసీఎస్ ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ సముదాయాన్ని సందర్శించి, అర్హులైన లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మనోహర్ రెడ్డికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ

**- విధులుసక్రమంగా నిర్వర్తిస్తూ నేరాలను అరికట్టాలి - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, సిబ్బంది యొక్క బ్యారక్ పరిశీలించి శుభ్రత పాటించాలని సూచించారు. తనిఖీ సందర్భంగా మొదట రోల్ కాల్‌ను పరిశీలించి, హాజరైన, గైర్హాజరైన సిబ్బంది వివరాలు అడిగితెలుసుకున్నారు. మానవ వనరుల పూర్తిస్థాయిలో వినియోగం మరియు రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇది సిబ్బందిలో నిబద్ధతను, క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసు కు క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసు కు శుభ్రమైన యూనిఫామ్, నీట్ సేవింగ్ అందాన్ని తీసుకొస్తాయని వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, దర్యాప్తు ప్రక్రియలో కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి కేసును నిజాయితీతో, నైపుణ్యంతో, సమగ్రంగా విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై వేగంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విపిఒలు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల రక్షణనే ధ్యేయంగా భావిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని అన్నారు. డయల్ 100 ద్వారా అందే ఫిర్యాదులపై వేగంగా, సమర్థవంతంగా స్పంది స్తూ, ప్రజలకు విశ్వాసం కలిగించేలా వ్యవహరిం చాలని అధికారుకు మరియు సిబ్బందికి ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీ తో పాటు ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, రూరల్ సీఐ రమన్, యస్ ఐ అనిల్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**- భారతీయ కిసాన్ మోర్చా జిల్లా శాఖ డిమాండ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిస్సాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యం లో నేడు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ విక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులకు 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలనీ, పది రకాల పంటలకు వరి ధాన్యం, మొక్కజొన్న, కందులు, సోయాబీన్స్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలనీ, రైతులకు ప్రతి ఎకరానికి పదిహేనువేల రూపాయలు ప్రతి సంవ త్సరానికి రైతు భరోస చెల్లిచాలనీ, రాష్ట్రం లో ప్రధానమంత్రి ఫసల్ భీమాను అమలు చేయా లనీ, నకిలి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకొనుటకు ప్రతి జిల్లాలో ఒక I.P స్థాయిలో అధికారి స్థాయిలో విజిలెన్స్ లో మానిటేరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలనీ, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరా లను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పండ్ల తోటల రైతు ల ను ఆదుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మ ంలో కిసాన్ మోర్చా నాయ కులు గం గారెడ్డి మహిపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి బిజెపి నాయ కులు నరేందర్ రెడ్డి లింగారావు రవీందర్ రాజబాబు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రం లో గురువారం నాడు విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘము నూతన కార్యవర్గన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కమ్మరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా గడిల పాండు కోశాధికారి కమ్మరి రాజు, కార్యదర్శి వడ్ల వెంకటేశం, ప్రచార కార్యదర్శి కమ్మరి ఆంజనేయులు సలహాదారులు కమ్మరి వెంకటస్వామి, కమ్మరి సిద్ధ రాములు, వడ్ల బ్రహ్మచారి, వడ్ల సిద్ధ రాములు, వడ్ల రమేష్, లను ఏన్నుకోవడం జరిగింది. వారికీ సంఘ సభ్యులు అందరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ యెక్క కార్యక్రమం లో మనుమయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పాల్వంచ వాగును సందర్శించిన జిల్లా ఎస్పీ**

**అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి**

**- జిల్లా ఎస్పీ . రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాచారెడ్డి మండలంలోని పాల్వంచ వాగు ప్రదేశాన్ని గురువారం రోజున పరిశీలించడం జరిగింది. జిల్లాలో కురుస్తున్న వర్షాల వలననదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.ఇలాంటి సమయంలో జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందరు అందుబాటులో ఉండే విధంగా ఇప్పటికే సూచించడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సూర్య- భిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ నాయకులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని, మండల బిజెపి అధ్యక్షుడు రమేష్ చెప్పారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అత్తిలి తిరుమలేష్,పొన్నాల రంజిత్, గ్రామ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాళ్లరాంపూర్ లో చట్టాలపైఅవగాహన సదస్సు

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి 26.7.25 శనివారం రోజున పి ఎ సి ఎస్ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు న్యాయ సదస్సు నిర్వహించటం జరుగుతుందని జిల్లా న్యాయధికారి సంస్థ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ నిజాంబాద్ గారు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది కావున మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అలాగే ఈ సభనువిజయవంతం చేయవలసిందిగా న్యాయాధికారి సంస్థ కోరుతున్నారు.

# నేడే శ్రావణ మాసం ఆరంభం

## - మహిళలకు అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక సమయం...!!

**సూర్య ఎల్లారెడ్డి**

శ్రావణ మాసం లో, ముఖ్యంగా మహిళలకు, అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు ఈ శ్రావణ మాసం శ్రీమహావిష్ణువు, శ్రీమహాలక్ష్మి, పరమ శివునికి అత్యంత ప్రీతికరమైనది. ఈ మాసంలో వ్రతాలు, నోములు, పూజలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ,సకల సౌభాగ్యాలు కలుగుతాయని మహిళలు విశ్వసిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారు. ముఖ్యంగా మహిళలు ఆచరించే అనేక వ్రతాలు ఈ నెలలోనే ఉంటాయి.శ్రావణ మాసంలో ఆడపిల్లలు పాల్గొనగల ఆధ్యాత్మిక కార్యక్రమాలు మహిళలు , ఆడపిల్లలు తమ ఆధ్యాత్మిక ఎదుగుదలకు, కుటుంబ శ్రేయస్సు కోసం పాల్గొనగల కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వరలక్ష్మీ వ్రతం: సకల సౌభాగ్యాలను ప్రసాదించే ఈ వ్రతం మహిళలకు అత్యంత ముఖ్యమైనది. ఇది లక్ష్మీదేవి అనుగ్రహం కోసం ఆచరించే ప్రధాన వ్రతాలలో ఒకటి.మంగళ గౌరీ వ్రతం: వివాహిత స్త్రీలు తమ సుమంగళిత్వాన్ని (దీర్ఘ సుమంగళి సౌభాగ్యాన్ని) కాపాడుకోవడానికి, కుటుంబ



శ్రేయస్సు కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రావణ సోమవార పూజలు: శివునికి ప్రీతికర మైన శ్రావణ సోమవారాల్లో శివారాధన చేయడం ద్వారా శుభ ఫలితాలు లభిస్తాయి. మహిళలు అని అంటారు. లక్ష్మీదేవి పూజలు: ప్రతి శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవిని పూజించడం ద్వారా ధన లాభం, ఐశ్వర్యం లభిస్తాయి విశ్వశిస్తారు. తులసి పూజ: తులసి మొక్కను పూజించడం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని నమ్మకం. తులసిని విష్ణుపత్నిగా, లక్ష్మీ స్వరూపంగా భావి స్తారు.సాధారణ పూజలు, దీపారాధన: ప్రతిరోజూ ఉదయం స్నానం చేసి, ఇంటి లో, గుడిలో దీపారాధన చేయడం. ఇది నిత్య పూజా విధానం లో భాగం. అని మహిళలు ప్రత్యేకంగా చేస్తారు :ఇంటి వాతావరణం: ఇంట్లో పూజలు, ధ్యానం వంటివి క్రమం తప్పకుండా చేయడం ద్వారా పిల్లలు ఆ వాతావరణంలో పెరిగి ఆధ్యాత్మిక భావనను అలవర్చుకుంటారు.

భక్తిని ప్రోత్సహించడం: భక్తిని బలవంతం చేయకుండా, దాని ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రోత్సహించడం ద్వారా వారు స్వచ్ఛందంగా ఆధ్యాత్మిక మార్గంలోకి వస్తారు. శ్రావణమాసంలో సేవా కార్యక్రమాలు: దేవాలయాల్లో కార్యక్ర మాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం వల్ల సేవా దృక్పథం, దైవభక్తి పెరుగుతాయి. ఈ మాసం మహిళలకు, ఆడపిల్లలకు ఆధ్యాత్మిక ఎదుగుద లకు, కుటుంబ శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా కేటాయించిన పవిత్ర సమయాలుగా పరిగణి స్తారు. అందుకే శ్రావణమాసంలో ప్రతి ఇంట ఉదయం దీపారాధన సంధ్యా సమయంలో దీపారాధన ఉపవాస దీక్షలు ఇలా ఎన్నో చేస్తుంటారు మహిళలు అందుకే శ్రావణమాసం అంత గొప్ప మాసంగా పేరు వచ్చింది.

# బోధన నైపుణ్యలను పెంపోందిచుకోవాలి

## -కాంప్లెక్స్ హెడ్ మాస్టారు శోభారాణి

**సూర్యలింగంపేట్**



బోధన నైపుణ్యలను పెంపో ందిచుకోవాలి కాంప్లెక్స్ హెడ్ మాస్టారు శోభారాణి ఉపాధ్యాయులకు సూచిం చారు.ఆమె గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్బంగా ఆమె మాట్లా డుతూ ప్రతి రోజు విద్యార్థులకు డియస్ఎప్ఆర్ఎస్ అటెండన్స్ తీసుకోని విద్యార్థుల హాజరు శాతం పెంచాలి అన్నారు. వివిధ పాఠశాలలో పాఠశాల మొదటి ప్రారంభం పరీక్ష ఫలితాలను ఉపాధ్యాయయులను అడిగి తెలుసు కున్నారు. విద్యాలో వెనుకబడిన పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు లైబ్రరీ పిరియడ్ కేటాయించి పఠన నైపుణ్యం పెంపొందిం చాలన్నారు.విద్యార్థులు గొప్పవారి జీవిత చరిత్ర చదవడం వలను గొప్ప యోధుడు గా మారుతారని అన్నారు.మధ్యాహ్న భోజనం పై ప్రతి రోజు పర్యవేక్షణ నిర్వహించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిచలని తెలిపారు. పెండింగ్ లో వున్న ఆన్లైన్ వర్క్ పూర్తి చెయ్యాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ దత్తురాజు ఆర్పీలు రజిని ప్రియా, సత్యనారాయణ, దర్శన్ ప్రధానోపాధ్యాయులు మంజుల,రాములు,సుజాత, దామోదర్, సర్దార్,సంధ్యారాణి,ఉపాధ్యాయులు గోవర్ధన్ లాల్,దుప్య రాథోడ్, హరీష్, స్వప్న, అమరేశ్వరి ఇతరులు పాలొగొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడు కలను గురువారం నాగిరెడ్డిపేట్ మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణి చేశారు. జన్మదిన వేడుకల్లో మండ లంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు, బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు దుర్గా రెడ్డి, వంశీకృష్ణ గౌడ్ , కృష్ణ, మురళి, హనుమంత్ రెడ్డి, కాంత్ రెడ్డి, లక్ష్మీకాంతం,బాబురావు,శ్రీనివాస్ గౌడ్ ,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుముఖం పట్టిన డయేరియా కేసులు

## - ఎక్కడికక్కడ కట్టడి చేసిన వైద్య అధికారులు - పర్యవేక్షిస్తున్న ఆర్డీవో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని దేమి కలాన్ గ్రామంలోడయేరియ కేసులు నమోదైన తాడ్వాయి మండలంలోని దేమికలాన్ గ్రామంలో గురువారం రోజున ఎలాంటి కొత్త కేసులు నమోదు కాకుండా సాధారణ పరిస్థితిలు నెలకొన్నాయని కామారెడ్డి ఆర్డిఓ వీణ తెలిపారు. ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ తో కలిసి కామరెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించి డయేరియాతో చికిత్స పొందుతున్న దేమికలాన్ గ్రామానికి చెందిన బాధితులకు కలవడం జరిగిం దని అలాగే ఆస్పత్రి ఆర్ఎంఓ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోగా దేమికలాన్ గ్రామానికి చెందిన మొత్తం 9 మంది డఏరి యాలో ఆసుపత్రిలో చేరగా వారికి వైద్య సేవలు అందించామని వారిలో 6 గురి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగవడంతో ఆస్పత్రి నుంచి



డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించామని మిగతా 3 గురి ఆరోగ్య పరిస్థితి నిలకడ గా ఉందని వైద్య సేవ అందిస్తున్నామని తెలిపారని అన్నారు. అనంతరం దేమీకలాన్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య క్యాంపు మరి యు పారిశుద్ధ్య కార్యక్రమాలను,, త్రాగునీరు సరఫరా కార్యక్రమాలను పర్యవేక్షించడం జరిగిం దని, ఈరోజు ఏ ఒక్కరికి కూడా డయేరియా వ్యాధి నిర్ధారణ కాలేదని అన్నారు. అదేవిధంగా బుధవారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ బోర్ వెల్స్ మరియు సింగిల్ ఫేస్ మోటార్స్ నుంచి సరఫరా చేస్తున్న మంచినీటి శాంపిల్స్ 18 సేకరించి ల్యాబ్ పంపడం జరిగిందని ఈరోజు వచ్చిన రిపోర్టులో నీరు కలుషితం అయినట్టు ఎలాంటి రిపోర్టు రాలేదని నీరు శుద్ధమైనవిగా రిపోర్టు వచ్చింద న్నారు.అలాగే ఈరోజు ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి మరియు సూపరింటెం డెంట్ ఇంజనీర్ల నేతృతంలోని బృందం దేమీకలా న్ గ్రామంలో పర్యటించి డ్రింకింగ్ వాటర్ సప్లై పైప్ లైన్ మరియు, OHSR లను పరిశీలిం చిన చేయడం జరిగిందని ఎక్కడ కూడా ఎలాంటి వాటర్ లీకేజ్ లేదని వారు నిర్ధారించారని తెలిపా రు. అదేవిధంగా గ్రామంలో సాధారణ పరిస్థితి కొనసాగేలా పరిశుద్ధ కార్యక్రమాల నిర్వహణ, మెడికల్ క్యాంపు నిర్వహణ, త్రాగునీరు సరఫరా ఇతర అన్ని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు కామారెడ్డి ఆర్డిఓ తెలిపారు.

# బంజారాల హక్కుల సాధన కోసం పోరాడుతా

## మహమ్మద్ నగర్ మండల బంజారా సంఘం అధ్యక్షులు గోపి సింగ్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని బంజారాల హక్కుల సాధన కోసం పోరాడుతానని మహ మ్మద్ నగర్ మండల బంజారా సేవా సంఘం నూతన అధ్యక్షులు రామావ త్ గోపి సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని అన్ని తండాల నుండి వచ్చిన బంజారా నాయకులు నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గోపి సింగ్ ను మండల అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా నునావత్ రాములు, ప్రధాన కార్యదర్శిగా బాదావత్ రాజు, జాయింట్ సెక్ర టరీగా ఫాలోత్ రాజు, కోశాధికారిగా జర ఫ్లాష్ శ్రీనివాస్, ప్రచార కమిటీ సభ్యునిగా బోడ ప్రకాష్, సలహాదారునిగా సేవ్యా, కార్యవర్గ సభ్యులుగా ధరావత్ రాములు, ధరావత్ రాములు, ఫాలోత్ శంకర్, అంబర్ సింగ్, లకావత్ ఓంకార్, రమావత్ మోహన్ సింగ్,లను ఎన్నుకున్నారు. అనంత రం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు బంజారా నాయకులు శాలు వాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బంజారా సేవా సంఘ ం ఉపాధ్యక్షులు బానోతులోక్య నాయక్, మాజీ సర్పంచ్ సవాయిసింగ్, సంతోష్ రాథోడ్ లతో పాటు మండలంలోని అన్ని తండాల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

# శాంతిదూత యేసు

## - పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య -బాన్సువాడ.**



సమాజానికి శాంతి, ప్రేమ ను ప్రభోదించిన శాంతిదూ త యేసుక్రీస్తు అని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం వర్ని మండలం సత్యనారాయణపురంలో పది లక్షల వ్యయంతో నిర్మించిన సి ఎస్ ఐ చర్చిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, కరుణ, సాటి మనిషికి సహాయం ఇదే సర్వమత సారాంశం అన్నారు.భారతదేశం బిన్న మతాల,కులాలసమూహామని, మన ఆచారాలను గౌరవిస్తూ ఇతరుల ఆచారాలను గౌరవించడం మానవత్వమ న్నారు.సమాజానికి శాంతి, ప్రేమను ప్రభోదించిన శాంతిదూత, దైవ కుమా రుడు యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలన్నారు. కార్యక్రమం లో వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, నాయకులు, క్రిస్టియన్ సోదరి, సోదరులు, పాల్గొన్నారు.

# ఏఆర్ హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన జి. సాయిలుకి ఎస్పీ అభినందనలు

## - ఏఆర్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ జి. సాయిలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఏఆర్ హెడ్ కాని స్టేబుల్గా పదోన్నతి పొందిన ఈ సందర్భ ంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆయనను అభినం దించి, పదోన్నతి చిహ్నాలను స్వయంగా అలంకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పదోన్న తులు ఉద్యోగ బాధ్యతను పెంచడమే కాకుండా, కొత్త ఉత్సాహాన్ని నింపుతా యి.ప్రజలకు నిజాయితీగా, నిబద్ధతతో సేవలం దించే పోలీస్ సిబ్బందికి తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. ఈ సందర్భంగా పలువురు పోలీసులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com



# ప్రజా ఆత్మగౌరవ గర్జన సభ కు మాజీ మంత్రి కేటీఆర్ రాక

**- సభ ఏర్పాట్లను పరిశీలించిన బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్...!**

**- ఎల్లారెడ్డి ఫామ్ హౌస్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపిన భారసా ఎమ్మెల్యే జాజాల..!**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండల కేంద్రానికి శుక్రవారం మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారు. ప్రజా ఆత్మగౌరవ గర్జన పేరిట జరిగే ఈ సభ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం సాయంత్రం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు , ఈ సమావేశంలో ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాడులను.. ముఖ్యంగా నియోజక వర్గం





లోని లింగంపేట, ఎల్లారెడ్డి మండలలలో దళితులపై దాడులు చేస్తు మాజీ ఎంపీపీ ముదాం సాయిలు పై అంబేద్కర్ జయంతి రోజున జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దళితులపై దాడులను నిరసిస్తూ లింగంపేట మండల కేంద్రంలో కేటీఆర్ సభను నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు. ఈ సభకు నియోజకవర్గంలోని దళితులు, గిరిజనులు, బిసిలు, మైనార్టీ వర్గాలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పత్రికాముఖంగా తెలిపారు ...!

**బారాస మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...!**

మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలను ఎల్లారెడ్డి లోని ఫామ్ హౌస్ లో బారాస మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బారాస కార్యకర్తల మధ్య . కేక్ కట్ చేసి.. కేటీఆర్ జిందాబాద్, హ్యాపీ బర్త్ డే కేటీఆర్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు...మండల పట్టణ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ఆదిమూలం సతీష్ గుప్త, సొసైటీ చైర్మన్ఏగుల నర్సింలు, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు, నాయకులు ఇమ్రాన్, అరవిందు గౌడ్, పృథ్వీరాజ్, భూపాల్ , గోపాల్, తదితర బారాస కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ జోరు,ఫ్లెక్సీల హోరు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రం లో రాజకీయ జోరు, ఫ్లెక్సీల హోరు కొనసాగుతుంది. ఎమ్మెల్యే స్థాయి నుండి మం త్రుల స్థాయి వారు మండల కేంద్రం విజిట్ చేస్తే పలు పార్టీల నాయకులు ఫ్లెక్సీలతో ఆహ్వానం పలకడం ఆనవాయితీ లింగంపేట్ మండల కేంద్రంలో నెలకొంది.నేడు లింగంపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మగౌరవ గర్జనలో పాల్గొననుండడంతో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు స్థానిక మాజీ ఎమ్మెల్యే సురేందర్, కేటీఆర్ లతో కూడిన పెద్ద పెద్ద రౌండ్ ఫ్లెక్సీ లను గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో ఏర్పాటు చేశారు.వీరే కాకుండా ప్రస్తుత ఎమ్మెల్యే మదన్మోహన్ రావు జన్మది నం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అంబేద్కర్ చౌరస్తా ప్రాంతం లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో ఇరు పార్టీల నాయకులు ఫ్లెక్సీలు జోరు కొనసాగాయి.దీంతో అక్కడ రాజకీయ వేడి పులుముకుంది.ఎమ్మెల్యే జన్మదినం ఆగస్టు 1న ఉన్న నేడు బిఆర్ఎస్ పార్టీ గర్జనను భగ్నం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాత్రికి రాత్రే ప్రస్తుత ఎమ్మెల్యే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై బిఆర్ఎస్ నాయకులు గుస మీద ఉన్నారు. రాజకీయ అలజడి సృష్టించడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల పన్నాగమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్,కాంగ్రెస్ నాయకులు తీరుపై మండిపడ్డారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**సూర్య బాల్కొండ/ ముప్కాల్**




ముప్కాల్ మండల కేంద్రంలో గురువారం రోజు ఉదయం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ఒకరినొకరు కేక్ తినిపించుకుంటు సంబరాల్లో మునిగిపోయారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సామ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జోషి ఉమ శంకర్, టి.సాయన్న, సత్యనారాయణ, కట్ట మహేష్, పృథ్వి వల్లభ్, జక్కుల శ్రీను, గద్దల సాయిలు, లక్ష్మణ్ యాదవ్, చింటూ, కొమ్ముల మోహన్, నల్లూర్ గంగాధర్, ఒడ్డె పోశెట్టి, కృష్ణ హరి, కుమ్మరి భూమన్న, గొర్రె రాములు, సదుల్లా, ఒడ్డె రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుంటున్న అటవీశాఖ అధికారులు

**-జేసిబిలతో పంటలను ధ్వంసం చేస్తున్న అధికారులు**

**- ఆందోళనలో తాండ వసూలు**

**సూర్య పెద్ద కొడప్ గల్**



మండలంలోని కాటే పల్లి తాండ శివారులోని అటవీ భూములను జేసిబిలతో పంటలను ధ్వంసం చేసి ఆక్రమిత అటవీ భూములను స్వాధీనం చేసుకుంటున్న అటవీ శాఖ అధికారులు.సర్వే నంబర్ 118 మరియు 275 సుమారు 1700 ఎకరాల అటవీ భూములు ఉండగా అందులో తాండ వసూలు 70 నుండి 80 ఎకరాల అటవీశాఖ భూములను కబ్జా చేసుకొని పంటలను సాగు చేస్తున్నారు.ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రస్తుతానికి 10 హెక్టార్లలో చదను చేసి మొక్కలను నాటాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం నాడు పోలీసు బలగాల భారీ బందోబస్తు మధ్య యంత్రాల సహాయంతో పంటలను ధ్వంసం చేసి భూములను తమ అధీనంలో తీసుకుంటున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారిని సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిగిలిన 70 నుండి 80 ఎకరాల భూములను విడతల వారిగా మా అధీనంలో తీసుకుంటామని అన్నారు.అంతే కాకుండా ఏవరైన అటవీ భూములను కబ్జా చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్**

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటుదామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అర్థమయ్యే పద్ధతిలో వివరించాలన్నారు.ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు అందజేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ నీ భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, తాండూరు సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ అధ్యక్షులు కోఆర్డి నేషన్ సభ్యులు గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రివ్యూ మీటింగ్

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మానందం,తహసీల్దార్ శేఖర్, ఎస్ఐ రాజశేఖర్,ఎంపీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ నగర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సాదుల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, మాజీ ఎంపీపీ గంగారెడ్డి, దఫేధార్ విజయ్ కుమార్, సంగమేశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ, అఫ్జల్, చందర్, శ్రీధర్ రెడ్డి, అంకిత శ్రీనివాస్, మనీష్ రెడ్డి, నరేష్, జీవన్, మల్లారెడ్డి, సాయిలు లతోపాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాల యం వద్ద మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, అచంపేట్ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, రాములు, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గౌరయ్య, లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

**సూర్య పిట్లం**



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్ దేశాయ్ అన్నారు. పిట్లం మండలం కంబాపూర్ గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ భవనంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబయ్య తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో గురువారం మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడులు నిర్వహించారు. అనంతరం పెదలకు పండ్లు, బ్రెడ్ ప్యాకేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్

**సూర్య మేడిపల్లి**




మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన గుడిసెల గట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి పార్టీ మేడిపల్లి మండల ప్రెసిడెంట్ చిట్యాల సురేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేయడాన్ని గురువారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి తీవ్రంగా ఖండించాడు. కొండాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ ప్రజల సమక్షం లో మాట్లాడారు. మండలంలోని 12 గ్రామాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ఇండ్లు లేని కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మండ లంలో మొత్తం 262 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతగా మంజూరైనాయని అన్నాడు. కొండా పూర్ గ్రామంలో 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు కాగా 35వ నెంబర్ గా నమోదు అయిన ఘట్టయ్య కుటుంబం ఇల్లు రెండో విడత మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీసీ బిడ్డ మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మన మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచితే ఓర్వలేని ప్రతిపక్ష బిజెపి పార్టీ చేసే నిరాధారమైన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేదరి లాజర్, ఫ్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం జలంధర్ రెడ్డి, కొండాపూర్ గ్రామ శాఖ ప్రెసిడెంట్ ముస్కెమ్ జలంధర్ గౌడ్, మరి పెల్లి స్వామి గౌడ్, చిట్యాల రాజేష్,ముక్కెర రమేష్, వేముల లింబాద్రి, దప్పు ప్రేమ్ సాగర్, కుంట శంకర్, జంగిలి నరేష్, దామెర సల్మాన్, ఎండి అన్వర్, ముస్కమ్ నారాయణ, దేశెట్టి గంగాధర్, కుంట నారాయణలు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాల కోసం చివరి విడతగా దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ విడుదల

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2025- 26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ లో అడ్మిషన్ పొందేందుకు రూపొందించబడిన దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్, తెలంగాణ) చివరి విడతగా స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ను ఉన్నత విద్యామండలి జూలై 24 న విడుదల చేయడం జరిగిందని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ, దోస్త్ కన్వీనర్ జి.చంద్రయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జూలై 25వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, జూలై 25 వ తేదీ నుండి జూలై 31 వరకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ ద్వారా కళాశాలలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.ఆగస్టు 3న స్పెషల్ ఫేస్ అడ్మిషన్ల అలాట్మెంట్ ప్రకటించడం జరుగుతుందని, ఆగస్టు 3 నుండి ఆగస్టు 6 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్ట్ చేసుకున్న విద్యార్థులు ఆగస్టు 4 నుండి ఆగస్టు 6వ తేదీ లోగా కళాశాలలో ఒరిజినల్ టిసి, ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో వచ్చి రిపోర్టు చేయవలసి ఉంటుందని, విద్యార్థి ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోయినా కళాశాలలో సిసిఓటిపి తో రిపోర్ట్ చేయకపోయినా సీటు రద్దు అవుతుం దని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ తెలియ జేశారు. స్పెషల్ ఫేస్ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు అడ్మిషన్ పొందుటకు చివరి అవకా శం అని విద్యార్థులందరూ స్పెషల్ ఫేస్ అవకా శాన్ని ఉపయోగించుకొని అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేయడం జరిగింది. దోస్త్ స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ప్రకారం ఇప్పటి వరకు మూడు విడతలలో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించ కుండా స్పెషల్ ఫేస్‌లో పాల్గొనవచ్చును. ఇదివరకు దోస్తు ద్వారా రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి స్పెషల్ ఫేస్ లో పాల్గొనవచ్చునని, సీసీఓటిపి ద్వారా ఇదివరకే కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు స్పెషల్ ఫేస్ ద్వారా అవకాశం ఉండదని తెలియజేయడం జరిగింది.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- కెసిఆర్ కిట్లను అందించిన బీఆర్ఎస్ నాయకులు**

**సూర్య,ముస్తాబాద్**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల,పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రధాన చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి,టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంపల్లి సురేంద్ర రావు, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాలరావు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం పెద్దపీట

**- ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి**

**సూర్య రుద్రంగి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపా లకు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పెద్ద పీట వేస్తుందని ఏఎంసీ చైర్మన్ చెలకల తిరు పతి అన్నారు. గురు వారం మండల కేంద్రంలో స్థానిక జెడ్పి ఎస్.ఎస్ హైస్కూల్లో కిచెన్ గార్డెన్ ను ప్రారంభించిన నాయకులు, అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోనే కూరగాయ లను పండించడం అభినందనీయమని అన్నారు. కిచెన్ గార్డెన్‌లో పండించే కూరగాయలు ఎలాంటి మారక మందులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా పండించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం విద్యార్థులకు అందించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో నటరాజు, ఎంపీఒ రాజేశ్వర్ గౌడ్, హెచ్.ఎం. సమ్మిరెడ్డి, మండల డాక్టర్ సురేష్ కుమార్, ఏఓ ప్రియదర్శిని, ఏంఈఓ రామకృష్ణ, కార్యదర్శి రామదాసు, ఉపాధ్యాయులు గడప వేణు, సతీష్, రాజారెడ్డి,ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముప్కాల్ పాఠశాలకు కంప్యూటర్లు, ప్రింటర్ల వితరణ

**సూర్య బాల్కొండ/ ముప్కాల్**



ప్రముఖ పారిశ్రామికవేత్త చిట్టాపూర్ వాస్తవ్యులు ఏనుగుల దయానంద రెడ్డి గురువారం రోజు ఉదయం ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మూడు కంప్యూటర్లతో పాటు ప్రింటర్లను అందజేశారు. ఏనుగు దాయనంద్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో చిట్టాపూర్ మాజీ సర్పంచ్ న్యావనంది గణేష్, పీడీ రాజకుమార్‌లు పాఠశాలకు విచ్చేసి ప్రధానోపాధ్యాయులు యం.గంగారాంకు అందజేశారు. పాఠశాల తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సాలురా మండలానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రాక

**సూర్య బోధన్ రూరల్**



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నేడు సాలూరలో పర్యటించనున్నట్లు సాలురా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందా ర్నా రవి తెలిపారు. సాలుర మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్టు మండల ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మందార్నా రవి పిలుపునిచ్చారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని రైతు వేదికలో గురువారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రజలకు మేలు చేసే ప్రతి పథకం ప్రభుత్వ సంకల్ప ఫలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హు లైన ప్రతి ఒక్కరికీ సహాయంతో పాటు మద్దతు అందిస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమాల ఎంపీడీవో బాలకృష్ణ, తాసిల్దార్ జానకి, బీజేపీ మండల అధ్యక్షుడు, నాయకులు పాలుగోన్నారు.

## రైతులకు యూరియ కొరత లేదు

**- మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ వెల్లడి**

**సూర్య మోర్తాడ్**



రైతులకు సరిపడా యూరియా అందు బాటులో ఉందని, దీని విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ అన్నారు. గురువారం మండల పరిధి లోని షెట్ పల్లి, మోర్తాడ్ సొసైటీ ల పరిధిలో రైతులకు సరిపడా యూరియాను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత ఏ మాత్రం లేదని, రైతులకు అవసరానికి సరిపడా యూరియా అందించడం జరుగుతుందని అన్నారు. రైతులు కూడ ఎవరు అవసరానికి మించి యూరియాను తీస్కొని కృతిమ కొరత సృష్టిం చవద్దని రైతులకు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మండలానికి 2205 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. ప్రతిరోజూ మండలానికి 40 నుండి 60 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు ఎవరు యూరియా విషయంలో ఇబ్బంది పడొద్దని ఆయన కోరారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఆర్మూర్ ఎసిపి

**సూర్య ఏర్గట్ల**




నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలో ఆర్మూర్ డివిజన్ అసిస్టెంట్ కమి షనర్ జే వెంకటేశ్వర్ రెడ్డి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్ నిర్వహించారు. అనంతరం స్టేషన్లో ఉన్న రికార్డులు, కేసు డైరీలు,నిత్య కార్యకలాపాలను పరిశీలించారు. నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరాత్మకంగా సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. గ్రామాల్లో నిఘ పెంచి నేరాల నివారణకు కృషి చేయాలని శ్రద్ధతో విధులు నిర్వహించాలని ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ, ఎస్ఐ పడాల రాజేశ్వర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు

**సూర్య నిజాంసాగర్**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫెధార్ రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో కేటీఆర్‌ను కలిసిన ఆయన కేటీఆర్‌కు శాలువా కప్పి మెమంటో ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.